## పాఠము - 58

# గాలిని తిట్టుట నిషిద్ధం

హజరత్ ఉబై బిన్ కాబ్ (రజి అల్లాహు అన్హు) ప్రవక్త (సఅసం) బోధనను ఈ విధముగా ఉల్లేఖించారు:

గాలిని తిట్టకండి. మీరు సుడిగాలిని చూసినప్పుడు ఇలా చదవండి:

"ఓ అల్లాహ్! మేము ఈ గాలితో మంచిని కోరుచున్నాము, ఈ గాలిని ఆజ్ఞాపించబడిన దానిలో కూడా మంచిని కోరుచున్నాము. ఓ అల్లాహ్! మేము ఈ గాలిలోని చెడు నుండి నీ శరణు కోరుచున్నాము. ఈ గాలికి ఆజ్ఞాపించ బడిన చెడు నుండి కూడా నీ శరణు కోరుచున్నాము." *(తిర్మిజీ సహీ)*

## దీనిలో 4 ప్రకరణములు కలవు

1) గాలిని తిట్టుట నివారించబడెను.

2) ఏదైనా అయిష్టమైనది కనపడినప్పుడు, అల్లాహ్‌కు ఇష్టమైనది కోరుకోవలెను.

3) గాలి తనంతట తాను వీయదు. అల్లాహ్ ఆజ్ఞ మేరకే వీయును.

4) గాలి ఒక్కోసారి మంచి చేయుటకు ఆజ్ఞాపించబడును. ఒక్కోసారి చెడు చేయుటకు ఆజ్ఞాపించబడును.